క్లుప్తంగా

కుక్కలకు వ్యాక్సినేషన్



సాక్షి నెట్‌వర్క్ : జునోసిస్ డే సందర్భంగా జిల్లాలోని పలు మండలాల్లోని పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు పశు వైద్యులు యాంటీ రేబీస్ టీకాలు వేశారు. చెన్నారావుపేటలో డాక్టర్ మంగీలాల్, నెక్కొండలో డాక్టర్ మమత, రాయపర్తిలో డాక్టర్ శృతి, దుగ్గొండిలో డాక్టర్ రామ్మోహన్ కుక్కలకు టీకా వేశారు. కుక్కలను పెంచుకుంటున్న ప్రజలకు సూచనలు అందించారు.

టీకాలు లేవు

సంగెం : మండలంలోని సంగెం, గవిచర్లలోని పశు వైద్యశాలల్లో రేబీస్ నివారణ టీకాలు లేవని వైద్యాధికారులు రాజు, వంశీ తెలిపారు. పశు సంవర్థక శాఖ నుంచి సరఫరా కాలేదని చెప్పారు. ఎవరైనా టీకాలు కొనుగోలు చేసి తీసుకొచ్చుకుంటే వేస్తామన్నారు.

వైద్యశిబిరం



గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలోని మంగలితండాలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 75 మందికి వైద్యపరీక్షలు చేసి జ్వరంతో బాధపడుతున్న ఎనిమిది మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అర్చన తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కిరణ్‌కుమార్, స్వరూప, ఏఎన్‌ఎంలు రత్నవల్లి, రమ, హెల్త్ అసిస్టెంట్ లచ్చయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, సామగ్రి పంపిణీ

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయిని పహాడ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన మంద నరేశ్ శనివారం నోట్‌బుక్స్, పలకలు, కంపాక్స్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం నరేశ్ మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. చదువులోనే రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శౌరీలు, ఉపాధ్యాయులు రోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రమేశ్



కొత్తగూడ: నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బొల్లు రమేష్ ఎన్నిక అయ్యారు. ఎన్నికకు కృషి చేసిన మంత్రి సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే మాదవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్‌లోని భక్త ఆంజనేయస్వామి ఆలయ గోపురం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన ఉడుతబోయిన రాజు రూ.20 వేల 116 విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన ఆలయ కమిటీ బాధ్యులకు శనివారం అందించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, లింగమూర్తి పాల్గొన్నారు.

వృద్ధురాలి అదృశ్యం



పర్వతగిరి : మండలంలోని గోపనపల్లికి చెందిన మంద యాకమ్మ శుక్రవారం తప్పిపోయింది. ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే సెల్ నంబర్ 7386471205, 7075007602ల్లో తెలియజేయాలని కోరారు.

నివాళి

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన మేడిశెట్టి ఉప్పలయ్య శనివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు జూలపెల్లి సురేందర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్, నాయకులు కంటెం సుధాకర్, అజయ్‌రావు, సూరయ్య, శంకర్, సాయి, అశోక్, భాస్కర్, కుమారస్వామి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

హర్షం

సంగెం : ప్రముఖ విద్యావేత్త, గౌడ అఫీషియల్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్‌ను కాకతీయ విశ్వవిద్యాలయ ఈసీ సభ్యుడిగా నియమించడం పట్ల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



పర్వతగిరి : మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ



ఖానాపురం : మొక్కలు నాటుతున్న విద్యార్థులు



రాయపర్తి : మొక్కలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

పర్వతగిరి : ప్రతీఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఎఫ్‌ఏ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌లో..

జెడ్పీ హైస్కూల్ ఆవరణలో హెచ్‌ఎం పాక రమేశ్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు 40 మొక్కలు నాటారు. కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : స్థానిక ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ ఆవరణలో ఆకాజ్యోతి మండల సమాఖ్య మహిళలతో కలిసి ఎంపీడీఓ గడ్డం దయాకర్ మొక్కలు నాటి మాట్లాడారు. గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏపీఎం ఈశ్వర్, ఏపీఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: మొక్కలను అందజేస్తున్న విద్యార్థులు

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ స్కూల్‌లో, కేజీబీవీలో విద్యార్థులు మొక్కలు నాటారు. కేజీబీవీ, సైనిక్ స్కూల్ విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు మొక్కలు నాటారు.

రాయపర్తి : గణేశ్‌కుంట తండాలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం సుధాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కారోబార్ మూనావత్ రవి, సిబ్బంది గారె వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : పట్టణంలోని అక్షర ద స్కూల్, ద్వారకపేటలోని బిల్స్ స్కూల్‌లో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చటి వేషధారణలో అలరించారు. బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటి సంరక్షించడాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి వనజ, ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, సీఏఓ సురేశ్ పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి



రాయపర్తి : నివాళులర్పిస్తున్న ఎస్సై, నాయకులు

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొలుగూరి సుమంత్, సిరిపెల్లి రాజు, చిలువేరు నవీన్, సిరిపెల్లి అనిల్, చింటూ, నాని తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సై వడ్డె సందీప్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేటలోని అంబేడ్కర్ సెంటర్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అంబేడ్కర్ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇల్లందలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇస్లావత్‌తండా మాజీ సర్పంచ్ రమేశ్‌నాయక్, నాయకులు కొయ్యల రవికుమార్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



నర్సంపేట రూరల్ : స్వాధీనం చేసుకున్న గుడుంబా, నిందితులతో పోలీసులు

నర్సంపేట రూరల్ : స్టేట్ టాస్క్‌ఫోర్స్ సీఐ భిక్షారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, పర్శనాయక్‌తండా, నర్సంపేట పట్టణం, దుగ్గొండి మండలంలోని నారాయణతండా, నెక్కొండ మండలంలోని చెరువు ముందరి తండా, చిన్నకొర్పోలు, నెక్కొండ గ్రామాల్లో దాడులు నిర్వహించి 1600 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడంతోపాటు 300 కేజీల చక్కెర, 10 కేజీల పటిక, 12 కేజీల డ్రై ఈస్ట్, 20 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని 8 మందిపై కేసు నమోదు చేసి అరుగురికి అరెస్ట్ చేశారు. దాడుల్లో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ చందర్, ఎస్సైలు శార్వాణి, రజిత, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి : మాట్లాడుతున్న ఎస్సై పరమేశ్

అంబర్, గుట్కా ప్యాకెట్ల పట్టివేత

దుగ్గొండి : మండలంలోని దుగ్గొండి, గిర్నిబావి గ్రామాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు చేసి రూ.61 వేల విలువైన అంబర్, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. దుగ్గొండిలో కూరతోట సురేశ్ షాపులో రూ.33 వేల 130 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుకున్నారు. అలాగే గిర్నిబావిలో బొమ్మగాని సుమన్ షాపులో రూ.27 వేల 870 విలువైన అంబర్, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. సరుకును పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి కూరతోట సురేశ్, బొమ్మగాని సుమన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై రవికుమార్, ఆర్ఎస్సై శరత్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

నర్సంపేట : పట్టణంలోని 157, 163, 164వ బూత్ ఏరియాల్లో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాలు నిర్వహించారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు 'అమ్మ' పేరుతో నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, దళిత మోర్చా కోకన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, కార్యదర్శి ఠాకూర్ విజయ్‌సింగ్, బూత్ కమిటీ అధ్యక్షుడు చిలువేరు అన్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. అనంతరం శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వల్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్ యాదవ్, సందీప్, హరీశ్, సిద్ధు, రాకేశ్, మహేశ్ పాల్గొన్నారు.



నర్సంపేట : మొక్క నాటుతున్న నాయకులు

గీసుకొండ : మొగిలిచర్లలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు బిల్లా రమేశ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడుపు రమేశ్, నాయకులు లెంకలపెల్లి స్వామి, మల్లికార్జున్, నరిశెట్టి చంద్రమౌళి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ : మొగిలిచర్లలో..



రాయపర్తి : నివాళులర్పిస్తున్న నాయకులు

‘ఫర్టిలైజర్’ మోసాలపై చర్యలు తీసుకోవాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపుల్లో చోటు చేసుకుంటున్న మోసాలపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టె సదానందం ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి (ఏఓ)కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సదానందం మాట్లాడారు. పట్టణంలోని పలు ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. పట్టణంలోని వెంకటేశ్వర ఏజెన్సీస్ యజమాని ఎమ్మార్పీకి మించిన ధరలకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎరువులు, పురుగు మందుల షాపుల యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతోనే గుర్తింపు



నర్సంపేట : అంకితభావంతో పని చేస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని సిద్ధార్థ విద్యాసంస్థల బాధ్యులు వీరమల్ల మాధవరెడ్డి స్పష్టం చేశారు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు పిండం భాస్కర్ ఉద్యోగోన్నతి పొందగా పట్టణానికి చెందిన పలువురు ఆయన్ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడారు. భాస్కర్ ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చేలా అంకితభావంతో విద్యాబోధన చేపట్టడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, అమర్, వి.రాజు, గోపాల్‌రెడ్డి, పెండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అవగాహనతోనే చట్టాల సద్వినియోగం



మాట్లాడుతున్న పావని

నల్లబెల్లి : అవగాహనతోనే చట్టాలను సద్వినియోగం చేసుకోగలరని స్త్రీ, శిశు సంక్షేమ సంస్థ కోఆర్డినేటర్ పావని తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తోందని చెప్పారు. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక దాడి, ఆడపిల్లల అక్రమ రవాణా, తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. బాధిత మహిళలు, బాలికలు రక్షణ కోసం హెల్ప్‌లైన్ నంబర్ 181కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. చట్టాలపై మహిళలు, బాలికలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఓ సునీత, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని వేధించిన సీఐని సస్పెండ్ చేయాలి

పర్వతగిరి : అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనును వేధించిన సీఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే ఎస్సై శ్రీనును అగ్రకుల దురహంకారంతో సీఐ జితేందర్‌రెడ్డి వేధింపులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. సీఐ జితేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు దుబ్బర సురేందర్, బానోతు హున్యానాయక్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో తనిఖీ



స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఎస్సై పరమేశ్

దుగ్గొండి : మండల కేంద్రంలో పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను ఎస్సై జక్కుల పరమేశ్ శనివారం తనిఖీ చేశారు. బస్సుల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ పత్రాలతోపాటు డ్రైవర్ల లైసెన్స్‌లను పరిశీలించారు. అనంతరం యజమానులకు, డ్రైవర్లకు సూచనలు చేశారు. డ్రైవర్లు మద్యం సేవించి బస్సులను నడపవద్దని స్పష్టం చేశారు. బస్సులకు ఫిట్‌నెస్‌తోపాటు అన్ని పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని యజమానులకు తెలిపారు. బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లు, యజమానులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



పర్వతగిరి : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను హనుమకొండ హంటర్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు శనివారం సన్మానించారు. తొలుత మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

‘మార్కెట్’ వైస్‌చైర్మన్‌కు..



ఖానాపురం : నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్‌గా నియమితులైన శాఖమూరి హరిబాబును కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ ఆధ్వర్యంలో బుధరావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌సాహెబ్, నర్సయ్య, లింగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో యువత కీలకం

దుగ్గొండి : దేశాభివృద్ధిలో యువత కీలకమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాంరెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామ యూత్ బాధ్యులకు గ్రామానికి చెందిన ఆయన శనివారం రూ.10 వేల విలువైన క్రికెట్ కిట్ అందజేసి మాట్లాడారు. యువతతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని చెప్పారు. యువత సత్ప్రవర్తతో సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

9న సదరం క్యాంప్

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో ఈనెల 9న సదరం క్యాంప్ నిర్వహిస్తామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుంచి స్లాట్ బుక్ చేసుకున్న ఆర్థో, మూగ, చెవిటి దివ్యాంగులు వైద్యుల రిపోర్టులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు తీసుకుని హాజరుకావాలని తెలిపారు. దళారులను ఆశ్రయించొద్దని చెప్పారు.

పశువుల ఆస్పత్రిలోని సమస్యలు పరిష్కరించాలి

నల్లబెల్లి : మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సామాజిక కార్యకర్తలు బట్టు సాంబయ్య, పులి రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. ఆ ఆస్పత్రిని వారు శనివారం సందర్శించి సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పశువుల ఆస్పత్రి సమస్యలకు నిలయంగా తయారైందని చెప్పారు. భవనం శిథిలావస్థలో ఉందని తెలిపారు. ఆస్పత్రిలో పని చేస్తున్న ఉద్యోగులు, ఆస్పత్రికి వచ్చే పాడి రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రికి నూతన భవనాన్ని మంజూరు చేయడంతోపాటు ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించేలా వసతులు కల్పించాలని ఆకాంక్షించారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

నర్సంపేట : ఐక్యతతోనే హక్కులను సాధించుకోగలమని గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ స్పష్టం చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టకపోవడంతో డీడీలు అందజేసిన గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయినట్టు తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా గొల్ల కురుమలకు రూ.10 లక్షల రుణాలు ఇవ్వాలని, ఎస్ఎస్‌టీ రిజర్వేషన్ అమలు చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కురుమ యాదవులు సంఘటితంగా హక్కుల సాధనకు పాటుపడాలని సూచించారు. సమావేశంలో నాయకులు మధ్యబోయిన రమేశ్ యాదవ్, కోడి అశోక్, కోరె రాజు, ఆబోతు సతీశ్ యాదవ్, శ్రీకాంత్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

సైడ్‌కాల్వలోని చెత్తాచెదారం తొలగింపు

పర్వతగిరి : మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి జేఆర్ఆర్ గార్డెన్ వరకు ఉన్న సైడ్ కాల్వలోని చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బంది శనివారం తొలగించారు. ఎస్సారెస్పీ డీబీఎం–48 ఉపకాల్వలు కబ్జాకు గురి కావడంతో కాల్వలో చెత్తతోపాటు పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారింది. ఈ క్రమంలో వర్షపు నీరు రోడ్లపైకి వస్తుండగా ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాస్ చొరవ తీసుకుని జేసీబీ సాయంతో కాల్వను శుభ్రం చేయించారు.



సైడ్ కాల్వను శుభ్రం చేస్తున్న సిబ్బంది

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నర్సంపేట : విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కొమ్ముక రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ అధికారికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లుగా రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని తెలిపారు. ఈ క్రమంలో లక్షలాది మంది పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువు కొనసాగించలేని దుస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే పెండింగ్‌లో ఉన్న 6,700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, ముషరఫ్, శివ, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.